# జీవితం

–సి హెచ్. వి. యస్. బ్రహ్మానందరావు

ఆకాశానికి చిల్లులు పడ్డట్లుగా కుండపోతగా వర్షం కురుస్తోంది. దానికితోడు భయంకరంగా వస్తున్న గాలి.

పూరిపాకలో నులక మంచంపై పడుకున్న రంగయ్య ఖళ్ ఖళ్ మని దగ్గుతున్నాడు. వారం, పది రోజులుగా రంగయ్యను దగ్గు పీడిస్తోంది. మూడు రోజుల నుంచి మరీ ఎక్కువ అయింది. దానికితోడు గాలి, వాన పెరగడం వల్ల ఊపిరి ఆడటంలేదు.

కాంతమ్మ ఊళ్ళో ఆచారి గారిచ్చిన గుళికలు తెచ్చి వేస్తూనే వుంది. అయినా దగ్గు మాత్రం తగ్గుముఖం పట్టలేదు.

పాకలోకి నీళ్ళు చేరుతున్నాయి. పైనుంచి కన్నాల గుండా ధారగా నీళ్ళు పడుతుంటే పాకలో వున్న గిన్నెలు, గ్లాసులు వాటి కింద పెట్టి అవి నిండగానే బయట పారబోస్తోంది. కాంతమ్మకి ఇదొక ఉద్యోగం అయింది. మూడేల్ళుగా రైతుల పొలాల్లో సరైన పనులు లేక కూలి కూడా అంతంత మాత్రంగానే వుంది. కూలికెళ్ళిన రోజు గంజినీళ్ళు తాగడం, లేనినాడు మూడంకె వేసుకుని పడుకోవడం.

కాంతమ్మ కొడుకు, కోడలు యాక్సిడెంట్‌లో చనిపోయారు వృద్ధాప్యంలో వాళ్ళకి కడుపు కోత మిగిల్చి. వాళ్ళు కూడా చచ్చిపోదామనే అనుకున్నారు. ఒక్కగానొక్క మనవడు గోపి అనాథ అవుతాడని ఆ పని చెయ్యలేదు. గోపికి పదేళ్ళు. ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. గోపి తెలివిగల వాడు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండడంతో వాడికి ఓ ముద్ద దొరుకుతోంది. వాడంటే టీచర్లందరికీ అభిమానం. చెప్పిన పాఠాలను ఇట్టే గ్రహించడం, సందేహాలను తీర్చుకోవడం చేస్తుండే వాడు. వాడి ప్రశ్నలకు టీచర్లు ఒక్కోసారి తడబడేవారు. వాడిలో ఏదిలో ప్రత్యేక కనిపించేది. పదేళ్ళ వాడికి ఇన్ని తెలివితేటలా అని ఆశ్చర్యపోయేవారు. గోపికి తన ఇంటి పరిస్థితులపై అవగాహన ఎక్కువే. తాతయ్య, బామ్మ తనకోసం కష్టపడుతున్నారని, వాళ్ళని ఎలాగైనా సుఖపెట్టాలని అనుకునేవాడు.

ఒకరోజున "మాస్టారు! మనుషులంతా ఒక్కటే అని చెప్పారు కదా!" అన్నాడు.

"అవును, చెప్పాను"

"మనుషులంతా ఒక్కటే అయితే మనిషి, మనిషికి తేడా ఎందుకున్నాయండీ" అన్నారు.

ప్రశ్న అర్థంకాక "ఏమిట్రా మనుషులలో తేడా ఏం ఉంటుంది. కాకపోతే మగవాళ్ళు, ఆడవాళ్ళు, పిల్లలు, పెద్దవాళ్ళు... అంతే కదా!" అన్నారు.

"కాదు మాస్టారు ఇంకా తేడాలున్నాయి"

"ఆహా.. అదేదో నువ్వే చెప్పరా" అన్నారు విసుగ్గా.

"మీరు మా ఇల్లెప్పుడన్నా చూశారా?"

"ఎప్పుడన్నా ఏంట్రా! ఎన్నిసార్లు మీ ఇంటికి వచ్చి మీ తాతయ్యతో మాట్లాడలేదు"

"అలాగే శేఖర్, రవి, కిషోర్ వాళ్ళ ఇళ్ళకు కూడా వెళ్ళుంటారు కదా!"

"వెళ్ళాను. వాళ్ళ అమ్మ, నాన్నలతో కూడా మాట్లాడాను."

"మా ఇంటికి వచ్చారు. వాళ్ళ ఇంటికి వెళ్ళారు. మరి తేడాలేం కన్పించలేదా?"

"నాకేం కనిపించలేదే!"

"అదే మాస్టారూ! మాది పూరిపాక. కప్పునిండా కన్నాలు. మా ఇంట్లో కనీసం మీలాంటి వాళ్ళు వస్తే కూర్చోటానికి కుర్చీ అన్నా లేదు. బల్లలు లేవు. గిన్నెలు లేవు. సత్తువి, మట్టివి తప్ప. అదే శేఖర్ వాళ్ళ ఇల్లు మేడ. అందులో ఎన్నో కుర్చీలు, బల్లలు, సోఫాలు, టీవీ ఉన్నాయి. వాళ్ళకి అవన్నీ ఎందుకున్నాయి? మా ఇంట్లో ఎందుకు లేవు?" అన్నాడు.

మాస్టారు ఆలోచనలో పడ్డారు. కొద్ది క్షణాలు ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు.

"చెప్పండి మాస్టారూ" అన్నాడు.

## రాజకీయం

రోడ్డెక్కితే / సమైక్యత
విడివిడిగా / అనైక్యత
స్లోగను ప్రత్యేకం / ప్రజలు అయోమయం
అదే రాజకీయ ఇంద్రజాలం!

–డి. హెచ్. సంతోషి

"అది పూర్వజన్మలో చేసుకున్న పాప పుణ్యాలను బట్టి వుంటాయిరా" అన్నారు.

"పాపపుణ్యాలా! అంటే ఏమిటండి?"

"అంటే మంచి చెడులన్నమాట. మంచి చేసిన వాళ్ళని ఈ జన్మలో డబ్బున్న వారిలా పుట్టిస్తాడు. చెడు చేసిన వాళ్ళని పేదవాళ్ళగా పుట్టిస్తాడు"

"ఎవరండి?"

"దేవుడు"

"దేవుడంటే రాముడు, కృష్ణుడే గదండి!"

## నాద వినోదం..!

గుడిలో ప్రతిధ్వనించే గంటలు
అవి.. భక్తిభావ దివ్య నాదాలు..!
బడిలో మ్రోగే గంటలు..
అవి.. విద్యాభ్యాసానికి నిలయాలు..!
సరస్వతీ కటాక్ష వీక్షణ గవాక్షాలు..
పచ్చని పొలాల్లో పండిన పంటలు
జన జీవన ప్రవంతికి లభించే జవసత్వాలు..!
ఆకలి మంటల జ్వాలలు.. అవి
బడుగు జీవుల ఆక్రందనల ఘోషలు..!
అక్షర విన్యాసాల పరమార్థాలకు
నిఘంటువులు మనకు నిలువుటద్దాలు..!
సంయోగ, వియోగ ఘడియల గణాంకాలు
జ్యోతిషశాస్త్ర గ్రంథాల నిత్యసత్య నిరూపణలు..!
హాస్య రసభరిత చతురోక్తులు... అవి
నటనకు లభించే నజరానాలు...!
భయానక దృశ్యాల సన్నివేశాలు
బాధితుల విభ్రాంతికర ఆవేదనలు..!
నిర్మలంగా ప్రవహించే నదులు, సరస్సులు
అవి.. నిరంతర సస్యశ్యామల సౌభాగ్య ప్రదాతలు..!
నీలిరంగుల అంబర వీధిలో విరిసిన
ఇంద్రధనస్సుల దృశ్యమాలికలు.. అవి
పరిశోధకుల మేధస్సును పరీక్షించే ప్రశ్నాపత్రాలు..!
ఈ అనంత విశ్వంలో సంభవించే వింత పరిణామాలు
అంతరిక్షంలో మనం పరీక్షించే అద్భుత ప్రయోగాలు
విశ్వశాంతిని ఆకాంక్షించే భావిపౌరులకు...
అవి.. విశ్వంభర చైతన్య నాద రస విన్యాసాలు...!!

**-తంగెళ్ల పాండురంగశర్మ**

"అవును"

"అలాగయితే రాముడు, కృష్ణుడు కూడా కష్టపడ్డారని మా బామ్మ చెప్పిందే! వాళ్ళు కూడా గత జన్మలో పాపం చేశారా మాస్టారు?"

"ఆ... వాళ్ళ జన్మలలో కూడా వాళ్ళు చేసిన కర్మలను బట్టి... మానవులుగా జన్మించి... కష్టాలను అనుభవించారు."

"వాళ్ళు గత జన్మలో చెడు చేశారు కాబట్టి తర్వాతి జన్మలో కష్టాలు పడ్డారు అని చెప్పారు కదా. వాళ్ళు ఆ జన్మలలో కూడా పాపాలే చేశారు కదండి"

"ఏం చేశారురా?"

"రాముడు, కృష్ణుడూ ఇద్దరూ అనేకమంది రాక్షసులను చంపాగా..."

"అది ధర్మ స్థాపన కోసం చేశారు. అయినా దుష్టులను.. అంటే తప్పుచేసిన వారిని శిక్షించడానికేగా వాళ్ళు అవతారాలు ఎత్తింది."

"ఇప్పుడు కూడా తప్పులు చేసేవాళ్ళు వున్నారుగా మాస్టారు. మరి ఆ దేవుడు ఏ అవతారం ఎందుకు ఎత్తడంలేదు?"

వాడి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మాస్టారికి కోపం వచ్చింది. "ఒరేయ్.. ఇక మాట్లాడకుండా కూర్చో" అంటూ గర్జించారు.

గోపి మౌనంగా కూర్చున్నాడు. కానీ వాడికి సమాధానం దొరకలేదు.

❖ ❖ ❖

కాలం ఎవరితోను పనిలేనట్టు ముందుకు పోతోంది.

గోపి తాతగారు కాలధర్మం చేశారు. అప్పుడు కూడా గోపికి సందేహం కలిగింది. మనుషులు ఎందుకు చచ్చిపోతారని... తన సందేహాన్ని నివృత్తి చేసుకోవడానికి బామ్మని అడిగాడు..

"బామ్మా! తాతయ్య ఎందుకు చనిపోయాడు"

ఆ ప్రశ్న ఆవిడకి అంత బాధలోనూ నవ్వు తెప్పించింది.

"మీ తాతయ్య పెద్దవారయ్యారు గదా! అందుకే చనిపోయారు" అంది.

"పెద్దవాళ్ళయితే చనిపోతారా? మరి తాతయ్య కంటే పెద్దవారు ఎంతో మంది ఉన్నారుగా?" అన్నాడు.

"తప్పు నాన్నా, అలా అనకూడదు. ఎవరి ఆయుష్షు ఎంతవరకో ముందే భగవంతుడు రాసి పెడతాడు. ఆ ప్రకారం ఆయన తీసుకుపోతుంటాడు"

"అలా ముందు రాసి పెట్టేవాడు, అసలు మనుషులని ఎందుకు పుట్టించాలి?"

"అది 'దైవ లీల' బాబు! ఒకవిధంగా దేవుళ్ళు ఆడుకునే ఆట. ఆయన ఆడే 'ఆట'లో మానవజాతిని 'పావులు'గా చేస్తాడన్నమాట" అంది.

ఆ సమాధానం కూడా గోపి సందేహాన్ని తీర్చలేక పోయింది.

గోపి ఇంటర్‌లో ఉండగా ఆ ఊరికి ఒక స్వామి వచ్చారు. ఆయన మహిమ గలవారని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం చూపుతారని, కోరికలు తీరుస్తారని అందరూ చెప్పుకోవడం విని ఒకరోజు ఉదయాన్నే గోపి స్వామి దగ్గరకు వెళ్ళాడు.

స్వామివారు ఆసనంపై కూర్చుని భక్తులడిగే ప్రశ్నలకు సమాధానాలు చెపుతున్నారు. గోపి కొద్ది దూరంలో కూర్చుని జరుగుతున్నదాన్ని పరిశీలిస్తు న్నాడు. భక్తుల నుంచి స్వామివారు డబ్బులు వసూలు చేస్తున్నారు.

గోపి తన పక్కనున్న వ్యక్తిని, "వాళ్ళు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు?" అని అడిగాడు.

"అది స్వామివారు వాళ్ళ కోరికలు తీరుస్తున్నందుకు తీసుకునే రుసుము. కోరికను బట్టి ఫీజు మారుతుంది" అన్నాడు.

"అంటే ఇది వ్యాపారమా?"

"అవును బాబూ! వ్యాపారమే! పైసా పెట్టుబడి లేని వ్యాపారం."

"ప్రజల్ని, వాళ్ళ బలహీనతలను ఆసరా చేసుకుని దోచుకుంటున్నారన్నమాట"

"ఆ ఒకవిధంగా దోపిడీయే బాబూ"

"అలాంటప్పుడు మీరంతా ఆయన్నెందుకు ఆశ్రయిస్తున్నారు?"

"కోరికలు తీరుస్తాడని"

"కోరికలు తీరాలంటే కష్టపడాలి కానీ ఈ స్వామి ఎలా తీరుస్తాడు?"

"అది వాళ్ళ నమ్మకం"

"నమ్మకం కాదు అజ్ఞానం. ఆ చీకటిలో వెలుగును చూడలేకపోతున్నారు. ఇలాంటి స్వామీజీలు నిజంగా కోరికలు తీర్చేటట్లయితే.. ఈ ప్రపంచంలో బాధ లేని జీవి కానీ, కష్టపడని మనిషి కానీ వుండరు. ఇదంతా స్వామి ఆడుతున్న నాటకం. వాటికి మనలాంటి వారు బలిపశువులుగా మారుతున్నారు."

"బాబు! స్వామివారు నిన్ను పిలుస్తున్నారు" అని చెప్పాడు ఆయన శిష్యుడొకరు.

గోపి స్వామి వద్దకు వెళ్ళాడు.

స్వామివారు కళ్ళు మూసుకుని ఏదో ఆలోచిస్తు న్నారు.

"చెప్పు బాబూ! నీ పేరు?" అన్నాడు శిష్యుడు.

"అదేంటి నా పేరు ఆయనకి తెలియదా?" అన్నాడు.

"నువ్వు చెప్పకుండా ఎలా తెలుస్తుంది?"

"కోరికలు తీర్చే స్వామికి పేరు తెలియకపోవడం ఏమిటి?"

"పోనీ.. నీ సమస్య అయినా చెప్పు"

"అది కూడా ఆయనకి తెలియాలి కదా!"

## ఆలోచించండి!

కళ్ళు తెరవాలి!
కత్తులతోనో
గొడ్డళ్ళతోనో
బాంబులతోనో
కాకుండా–
కుత్సితంతోనూ
కుతంత్రంతోనూ
నయవంచనతోనూ
మంటపెట్టాలి!
మట్టుబెట్టాలి!!
మంచిగా ఉంటూ ఒకపక్కా
వంచిస్తూ మరోపక్కా
నటిస్తున్న దుండగులని
కర్కశంగా రాక్షసంగా నిలువెత్తుగా
దెబ్బతీయాలి!
ఉగ్రవాద ముష్కరుల్ని
నటింపజేస్తున్న పాలకుల్ని
నమ్మిస్తూనే
గొంతు కొయ్యాలి!
ధ్వంసం ధ్వంసం అంటూ వాళ్ళు
శాంతి శాంతి అంటూ మనం
ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళు...
ఇలా...?!

(దేశమంతా పెరుగుతున్న ఉగ్రవాదాన్ని నిరసిస్తూ..)

–వి. సూర్యారావు

## ఒక యుద్ధం కోసం..

మనసు నిండా
ఏదో బాధ ముసురుకొని పోయింది
నా మస్తిష్కం
ఆవేదనతో కన్నీరై పోతోంది

❖ ❖ ❖

కావాలనే యాంత్రికం చేసుకొన్న
జీవిత ప్రయాణంలో
వాళ్లు తలకాయలెక్కడో పారేసుకొని
లక్ష్యాలై గమ్యాలై పరుగులు తీస్తుంటారు
ఇక్కడ- వీళ్ల వెర్రితనానికి గుర్తుగా-
కడుపులో మొలిచిన మొలకలు
మానవాకృతిని తొడుక్కోక ముందే
చదువుల ఉరితాళ్ల మీద
వ్రేలాడదీయబడతాయి(రు)
అక్కడెక్కడో వాళ్లు-
మనిషితనం రోడ్డుమీద గాయపడి
రక్తపుటేరులై ప్రవహిస్తున్నపుడు
చూపులు తప్ప కన్నీళ్లు కూడా రాల్చని
'పరాయి'తత్వాన్ని నిలువెల్లా కప్పుకొంటారు
వీళ్లేమో-
మనిషిపై నమ్మకాన్ని నిలువెల్లా నింపుకున్నోళ్లకు
మోసాన్ని విషం చేసి
రోజుక్కొంచెంగా తినిపిస్తారు
వాళ్లేమో-
న్యాయానికి ముందు సింపుల్‌గా 'అ'కారం చేర్చుకొని
సకల సుఖాలనూ తమ ఆధీనంలోనే ఉంచుకొంటారు
వీళ్లందరిపై యుద్ధం ప్రకటించాలనుంది
అక్షరాన్ని ఆయుధం చేసి
వీళ్లపై ప్రయోగించాలనుంది

**-తోకల రాజేశం**

"సరే! నీ సమస్యకి పరిష్కారం చెబుతారు. ఫీజు.."

"ఫీజా..! ఎందుకు?"

"ఎందుకేమిటి బాబూ? నీ సమస్యలు తీరుస్తున్నందుకు వాటికి పరిష్కారం చూపుతున్నందుకు?" అన్నాడు.

"అది సరే! ఆయన అలా కూర్చుని నిద్రపోతున్నారేమిటి? రాత్రి ఎక్కువసేపు మేలుకుని ఉన్నారా?"

"అది నిద్రపోవడం కాదు నాయనా! ధ్యానంలో వున్నారు"

"ధ్యానమంటే?"

గోపి వేస్తున్న ప్రశ్నలు శిష్యుడికి చికాకు తెప్పించాయి.

"ధ్యానం అంటే నీ గురించి భగవంతునితో మాట్లాడుతున్నారు"

"నా గురించి భగవంతునితో మాట్లాడుతున్నారా? చాలా చిత్రంగా వుందే. భగవంతుడు కనిపించడు కదా!"

"అజ్ఞానులకు కనిపించడు. ఆయన మహా జ్ఞాని. స్వామివారు కళ్ళు మూసుకుంటు భగవత్ సాక్షాత్కారం అవుతుంది"

"అలాగా! అయితే మీరు కళ్ళు మూసుకోండి. మీకు కూడా కనిపిస్తాడేమో"

"మూర్ఖుడా! నువ్వు మమ్మల్ని అవమానించడానికి వచ్చావా, కోరికలు తీర్చుకోవడానికి వచ్చావా?"

"శిష్యా! ఆ పిల్లవాడిని ఏమీ అనకు. పసితనం వలన ఏవో ప్రశ్నలు అడుగుతున్నాడు. సందేహాలు తీర్చుకోవడానికే భక్తులు ఇక్కడికి వస్తుంటారు. వాటికి పరిష్కారం చూపడం మన కర్తవ్యం. నువ్వెళ్ళి పని చూసుకో. ఈ పిల్లవాడి భవిష్యత్తును దివ్యదృష్టితో చూసి చెబుతాను" అన్నారు స్వామీజీ.

"స్వామి! దివ్య దృష్టి అంటే ఏమిటి?"

"అది చెప్పినా అర్థం చేసుకునే వయసు కాదు నీది" అన్నారు స్వామీజీ.

"మీరు చెప్పండి స్వామీ, ప్రయత్నం చేస్తాను" అన్నాడు.

"ముందు నీ కోరిక ఏమిటో చెప్పు" అన్నారు.

దివ్యదృష్టితో భవిష్యత్ చూస్తామంటున్నారు. నా కోరిక కూడా మీరే చెప్పండి. భవిష్యత్ వేరు, కోరిక వేరు. భవిష్యత్ ఏది ఎలా వ్రాస్తే అది జరిగిపోతుంది. కాని కోరిక అలా కాదు. మనమే దాన్ని తీర్చుకునే ప్రయత్నం చేయాలి.

"అసలు మీరు స్వామిగా ఎందుకు అవతారం ఎత్తారు?"

"దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆ భగవంతుడే పది అవతారాలు ఎత్తాడు. ఈ కలియుగంలో భక్తుల కోరికలు తీర్చడం కోసం, వారి పాపాలను తొలగించి వారికి 'విముక్తి' కలుగచేయడానికే ఈ అవతారం"

"కేవలం భక్తుల కోసమే ఈ అవతారమన్నమాట. అలాంటప్పుడు వాళ్ళ దగ్గర ఫీజు రూపంలో డబ్బులెందుకు వసూలు చేస్తున్నారు?"

"బ్రతకడానికి బాబూ!"

"అలా అయితే కష్టపడి పనిచేయండి. ఇలా డబ్బుల కోసం పీడించడం పాపం కదా"

"పిచ్చివాడా! మేము పడుతున్నది కష్టమే. ఎన్నో సంవత్సరాలు నిద్రాహారాలు మాని తపస్సు చేస్తేనే మాకీ విద్యలు అనుగ్రహించాడా భగవంతుడు."

"ఏమిటి? ప్రజలను దోచుకుతినే విద్యాలా!"

"తప్పు నాయనా! అలా అనడం అపచారం"

"కాదు! ఇది మా గ్రహచారం. ఇంతకీ ఈ జన్మని అర్థం ఏమిటో చెప్పలేదు?"

"ఏం వుంటుంది? బతికినంత కాలం పరులకు మంచి చెయ్యడమే!"

"అంటే?!"

"ఉన్నదానిలో పదిమందికి సహాయం చెయ్యడం. అదే ముక్తిని ప్రసాదిస్తుంది"

"అలా అయితే ముందు మీకున్నదంతా పేదలకు పంచిపెట్టండి"

"నా దగ్గరేం వుంది నాయనా.. ఇవ్వడానికి?"

"మీరు స్యాసులు గదా స్వామీ! మరి ఈ భవనాలు, శిష్యగణం, పరిచారికలు, ఆసనాలు, పందిరి మంచాలు, ఎసీ గదులు... ఇవన్నీ ఎందుకు? ముక్కు మూసుకుని ఏ చెట్టుకిందో కూర్చోవచ్చు కదా. ఇవన్నీ దానం చేసెయ్యండి" అన్నాడు.

"ఇవన్నీ నా కోసం కాదు నాయనా! నా దగ్గరకి వచ్చే నీలాంటి భక్తుల కోసం. ఇప్పటికే చాలా సమయం అంది, వెళ్ళిరా నాయనా. మరోసారి కలుద్దాం" అన్నారు స్వామీజీ.

గోపి అసంతృప్తిగా బయటకు వచ్చాడు.

❖ ❖ ❖

గోపి ఇంటర్మీడియెట్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథముడిగా నిలిచాడు. డిగ్రీ తరువాత సివిల్ పరీక్షలో జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించి ఐఎఎస్‌కు

## ఆకాంక్ష

చెలీ...
గడచిన కాలాన్ని తిరిగి
వెనక్కి తెచ్చుకోలేం
తరుముకొచ్చే జ్ఞాపకాల్ని తప్ప
నిన్న నిజం కాని రేపటి కలల కోసం
మనసు ఎప్పటికీ ఆశాజీవి
మంచు తెరల్లోంచి మధురస్మృతులు
అలవోకగ రాలిపడుతుంటే
విరిసిన పువ్వులా
మనసు మురిసిపోతోంది
కాలం పొరల్లోంచి జారే క్షణాలు
కమ్మటి కవితలవుతున్నాయి
గతం తాలూకు అనుభూతుల్ని
నెమరు వేసుకుంటూ రేపటి ఉషోదయానికి
తలుపులు తెరచి ఎదురు చూస్తున్నా!
కోటికాంతుల కొత్త కోరికలతో
నా హృదయ కాన్వాసుపై
రంగుల నీ ముఖచిత్రం శాశ్వితంగా
నిలచి పోవాలని నా ఆకాంక్ష

## అంతులేని వలపులు

ద్దు గులాబీని మురిపెంగా
ముద్దాడి మురిసి పోతూంటే
నీ మధుర అధరాలే గుర్తుకు వస్తాయి
లే చిగుళ్ళు తమకంగా మెక్కే
ఎలకోయిల వసంతగానం వింటుంటే
నీ ఊసులే కళ్ళముందు కదలాడతాయి
ఏ వైపు చూసినా
గుండె గోడలపై చెక్కుకున్న
నీ అనురాగ శిల్పాలే గుర్తుకు వస్తాయి
భావవీణను మీటితే
సురాగాలే పలుకుతాయి
నీపై నాకు గల అంతులేని
వలపులను ఎలా వర్ణించను?

-గోపాలుని వెంకటేశ్వర్లు

ఎంపికయ్యాడు. జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యాడు.

బాధ్యతలు స్వీకరించగానే పోలీసు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశాడు.

"చూడండి! మనమంతా బాధ్యత గల అధికారులం. ప్రజా సేవకులం. మనకి ప్రభుత్వం జీతంతో సహా ఎన్నో సదుపాయాలు కల్పిస్తోంది. ఇవన్నీ మన ఎక్కువ సమయాన్ని ప్రజాసేవకు ఉపయోగించడానికే అని గుర్తించండి. నేరాలను అరికట్టాలి. అందుకు దారితీస్తున్న కారణాలను అన్వేషించాలి. వారిని మార్చే ప్రయత్నం చేయాలి. ఎవరూ పుట్టకతో నేరస్థులు కారు. ఏ అవసరమో, ఆకలో, మరొకటో వారిని నేరం వైపు ప్రేరేపిస్తుంది. దానిని మనం కనిపెట్టగలిగితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. మరో విషయం ఏమిటంటే, మీరంతా అధికారులు. మీరు పదిమందికీ ఆదర్శం ఉండాలి. లంచాలకు, రాజకీయ వత్తిళ్ళకు లొంగొద్దు. మీ వృత్తి కత్తిమీద సాములాంటిది. మీకే సాయం కావాలన్నా సంకోచం లేకుండా అడగండి" అన్నాడు.

సీఐ ప్రతాప్ లేచి, "మీరు చెప్పింది వినటానికి బాగానే వుంది. కానీ ఆచరణ అంత సులువు కాదు. ఉదాహరణకు లంచగొండితనం అనేది దశాబ్దాల తరబడి వేళ్ళూనుకుపోయింది. ఇదేదో మన డిపార్ట్‌మెంట్‌కే పరిమితం కాదు. మొత్తం దేశాన్నే కేన్సర్‌లా పట్టి పీడిస్తోంది. దానిని అరికట్టడం మనకు సాధ్యమా?"

"మిస్టర్ ప్రతాప్, ప్రతి చిన్న విషయాన్ని మనం భూతద్దంలో చూస్తే అది కొండంగా భయపెడుతుంది. నువ్వు చెప్పింది నిజమే కావచ్చు. కాని ప్రతి సమస్యకు ఒక పరిష్కారం వుంటుంది. కాకపోతే సమయం తీసుకుంటుంది. బ్రిటీష్ వాళ్ళని దేశం నుంచి తరమడానికి 200 ఏళ్ళు పట్టింది. ఎవరికి వారు అది సాధ్యమా అను మిన్నకుంటే స్వాతంత్ర్యం వచ్చేదా? వారి మీద జరిపిన పోరులో ఎంతో మంది బలయ్యారు. అలాగే లంచాలపై పోరును మనం ప్రారంభిద్దాం" అంటూ ఆ సమావేశాన్ని ముగించారు.

❖ ❖ ❖

ఉదయం 10 గంటల సమయం. గోపి ఆఫీసు గదిలో కూర్చొని ఏవో ఫైల్స్ చూస్తున్నాడు. అటెండర్ అప్పారావు లోనికి వచ్చాడు.

"ఏంటి అప్పారావు"

"మీ కోసం కాంట్రాక్టర్ మధుసూదనరావు గారు వచ్చారు. మిమ్మల్ని కలవాలని చెప్పమన్నారు"

"అలాగా! లోపలికి పంపు!"

అప్పారావు వెళ్ళిపోయాడు.

అయిదు నిమిషాల తర్వాత

నమస్కారం గోపీకృష్ణగారు అన్నాడు మధుసూదనరావు రెండు చేతులు జోడించి వినయంగా.

"నమస్తే! కూర్చోండి" అన్నాడు

## ఒంటరితనం

ణానికి పరిణయం వుండదు
ప్రేమ తప్పు...!
పరిణయంలో ప్రేమ కనబడదు
పరుగు తప్పు...!!
ప్రేమలో విజయం కానరాదు
అలసట తప్పు...!
విజయానికి బాసట వుండదు
ఒంటరితనం తప్పు...!!

## కన్నీటి కాలం

నులు మాట్లాడగలవు
కలలు కబుర్లు చెప్పగలవు
కవిత అలరించగలదు
కడలి పాడగలదు...
కన్నీటి కాలం కదా...!!
కమనీయ దృశ్యాలేవీ కానరావు
ప్రేమలోని స్వచ్ఛతను గ్రహించలేవు...

## మానవారణ్యం

ది మానవారణ్యం
పెద్దపులుల ఆకారాల్లో మనుషులు
విషసర్పాల సంస్కృతిలో సమాజం
మహా సముద్రాలై కబళిస్తున్న హృదయాలు
గొర్రెల్లా అనుసరిస్తున్న గుండెలు
మేకల్లా మోసపోతున్న వివాహాలు
చీమల్లా అనుభవిస్తున్న కష్టాలు
బూడిద కుప్పలై మిగులుతున్న దేహాలు
ఎవరికి ఎవరూ ఏమీ కాని
ఈ జీవితాలు...

-శైలజామిత్ర

"మీతో చిన్న పనుండి వచ్చాను"

"చెప్పండి"

"మూడు వంతెనలు కలుపుతూ రోడ్డు వేయడానికి, రోడ్లకి ఇరువైపులా పైప్‌లైన్లు వేయడానికి టెండర్లు పిలిచారుగా?"

"అవును. రేపో, ఎల్లుండో చివరి తేదీ అనుకుంటాను. మీరు వెయ్యలేదా?" అన్నాడు.

"నేను వేద్దామనే వచ్చాను. ఇప్పటిదాకా వచ్చిన టెండర్లలో ఎవరు ఎక్కువ వేశారో చెపుతారని వచ్చాను. నేను తలచుకుంటే కనుక్కోవడం పెద్ద కష్టమేమీ కాదు. గత పాతికేళ్ళుగా ఏ టెండర్ వేసినా నాకే వస్తోంది. ఆ విషయం చెప్పడానికే వచ్చారు. మీకు రావాల్సిన మొత్తం మీ బ్యాంక్ ఖాతాలో వేస్తాను"

"అలాగా! ఎంత వెయ్యాలనుకుంటున్నారు?"

"మీరే చెప్పండి"

"మీరు ఎంత అనుకుంటున్నారో చెబితే... ఎందుకంటే మీరు నా ఒక్కడికే కాదుగా ఇచ్చేది?"

"అవును, ఎవరి వాటా వాళ్ళ ఖాతాలకు జమ చేస్తూ వుంటాను. మీరు వచ్చాక ఇది మొదటి టెండర్ కదా! పది లక్షలు ఇస్తాను"

"చూడండి మధుసూదనరావు గారు, గత పాతికేళ్ళలో ఎన్ని వంతెనలు కూల్చి ఎంతమంది ప్రాణాలు పోవటానికి కారకులయ్యారో, ఇంకెంత మంది ప్రజల నోళ్ళు కొట్టారో తెలుసా?"

"దానికి మనమేం చేస్తాం. వాళ్ళ కర్మకి మనమెలా బాధ్యులం అవుతాం?"

"సరే! ఇంతమంది ప్రాణాలు తీసి ఇప్పటిదాకా మీరు సంపాయించింది రెండు వందల కోట్లు వుంటుందా?"

"పిచ్చివాళ్ళలాగున్నారే! నా ఆస్తి 500 కోట్లు పైగా వుంటుంది. ఇదిగాక రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఫైవ్ స్టార్ హోటళ్ళు వున్నాయి"

"చాలా సంతోషం. ఇన్ని కూడబెట్టారు కదా, సుఖంగా వున్నారా? ఎలాంటి అనారోగ్యం లేకుండా జీవిస్తున్నారా?"

"ఆరోగ్యానిదేముందండీ! డబ్బుంటే ఎంత పెద్ద రోగాలయినా నయమవుతాయి. ఇదంతా నా కోసం అనుకుంటున్నారా? నా పిల్లల కోసం"

"చూశారా మీ స్వార్థం. మీ నేరమయ జీవితం భవిష్యత్తులో ఎంతమంది సోమరులను తయారు చేస్తుందో? భవిష్యత్తు సరే, ఇప్పుడు మీ పిల్లలు ఏమి చదువుతున్నారో, వాళ్ళ ప్రవర్తన ఎలా వుందో వారాని కోసారయినా పరీక్షిస్తున్నారా? వారంలో ఓ గంటయినా వారితో గడపగలుగుతున్నారా? అసలు జీవితానికి అర్థం ఏమిటి?"

"మీరు ఎన్నయినా చెప్పండి, ప్రపంచం డబ్బు కట్టల మీదే నడుస్తోంది. మీరు నేనిచ్చే డబ్బు తీసుకుని పనిచేసి పెడతారా లేదా? చెప్పండి"

"ఇంత చెప్పినా మీలో మార్పు రాలేదన్నమాట. మీకు శిక్షణ కావాల్సిందే. ఇక్కడ ఎలాగా ప్రశాంతంగా జీవించలేదు. కనీసం జైలులో నయినా..."

"బెదిరిస్తున్నారా?"

"నాకలాంటి అలవాటు లేదండి. ఆచరణలో చూపడమే"

ఇంతలో సీఐ, కొందరు పోలీసులు లోపలికి వచ్చారు.

"మిస్టర్ ప్రతాప్, వీరు నాకు లంచం ఇచ్చే ప్రయత్నం చేశారు. అరెస్టు చేయండి"

"కలెక్టర్! నీ అధికారం చూపించి నన్ను అరెస్ట్ చేయించావు. నిన్ను మాత్రం నేను వదలను" అని హెచ్చరించాడు మధుసూదనరావు.

"ఇప్పటికైనా మీలో మార్పు రావాలి కోరు కుంటున్నా" అన్నాడు.

❖ ❖ ❖

"నాయనా గోపి! చిన్నప్పటి నుంచి కష్టపడ్డావు. మంచి ఉద్యోగం వచ్చింది. మంచి అమ్మాయిని చూసి పెళ్ళిచేసుకోరా" అంది కాంతమ్మ.

"బామ్మా! నాకు ఆ ఊబిలో దిగడం ఇష్టంలేదు. స్వార్థపూరిత సమాజాన్ని చూసి నాకు పెళ్ళి మీదే ధ్యాస లేకుండా పోయింది."

"ఒరేయ్ ఇన్నాళ్ళు ఎలాగో ఓ ముద్ద వండి పెట్టాను. వాలిపోయే పొద్దు. నేను పోయేలోగా నీ పెళ్ళి చూడాలని కోరికగా ఉంది. అన్నట్టు మన వీధిలో వారంతా తీర్థయాత్రలకు వెళుతున్నారట. నేనూ

## తాగుబోతు

ర్యుడు / వెలుగు నీళ్ళు చల్లి
కాలపురుషణ్ణి / రోజూ లేపాల్సిందే-
రాత్రి తాగిన
చీకటి మందు దిగాలంటే!

-రావి రంగారావు

## ముగ్గు!

కిట
రంగు రంగుల
పూల ముగ్గులు!
వాటికవే
రసరమ్యమైన
బాలికా సమూహాలు!!

## ఆశ!

న్న నీరు
నేడు కన్నీరు
రేపు ఖచ్చితంగా
పన్నీరు! పన్నీరు!!

## రక్షించండి!

లుగు మరచినవాడు
రేపు తల్లినీ మరుస్తాడు..
రక్షించండి.. రక్షించండి
అతనిలో నుడికారాన్ని
మమకారాన్ని బ్రతికించండి!

## ఆమె

లు
తురుముకున్నపుడు
చంద్రబింబం!
ఒంటరిగా
వెలిగిపోతున్నపుడు
సూర్యబింబం!
నాతో / నడిచినపుడు
ప్రతిబింబం!!

## డెమొక్రసీ!

దు
వాగ్దానాల వర్షం!
తర్వాత / బుల్లెట్ల వర్షం!
రెండు వర్షాలతో
సామాన్యునికి వరద!
బెడద! బురద!!

–గుడిమెట్ల గోపాలకృష్ణ

వెళ్ళొస్తారా" అని అడిగింది.

"నాకెటూ సమయం లేదు. తెలిసిన వాళ్ళయితే నీకు సహాయంగా ఉంటారు. వెళ్ళిరా బామ్మా"

❖ ❖ ❖

రాత్రి 9.00 గంటలు. టీవీ వార్తలు చూస్తూ బెడ్‌మీద వాలిపోయాడు. ఇంట్లో ఒక్కడే ఉన్నాడు. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. వెళ్ళి తలుపు తీశాడు.

ఎదురుగా ఓ అందమైన మెరుపు తీగె. వానలో తడిసి చలికి గజగజా వణుకుతోంది.

"మీరు" అన్నాడు ప్రశ్నార్థకంగా.

"నేను, నా ఫ్రెండ్ సినిమాకి వెళ్ళామండి. తిరిగి వస్తూ ఆమెను వాళ్ళింట్లో దింపేశాను. ఇక్కడికి వచ్చేసరికి టైర్ పంక్చరయింది. బయట బాగా వర్షం. కాసేపు షెల్టర్ దొరుకుతుందని"

"రండి లోపలికి" అని దారి ఇచ్చాడు.

"బాగా తడిసిపోయారు" అంటూ టవల్ అందించాడు.

మొదటిసారి వయస్సులో ఉన్న అమ్మాయిని అంత దగ్గరగా చూడడం. ఏదో అలజడి. మళ్ళీ మళ్ళీ చూడాలన్న తపన. అలాగే చూస్తుండిపోయాడు.

ఆవిడ సిగ్గుతో ముడుచుకుపోతూ, ఒకింత కంగారు "ఏమండి" అని బిగ్గరగా పిలిచింది.

ఈ లోకంలోకి వచ్చిన గోపి పశ్చాత్తాపంగా తల దించుకున్నాడు.

"ఏమిటి! ఏదో వింతగా, ఇంతవరకు ఆడదాన్ని చూడనట్టు అలా చూస్తున్నారు?"

"మీరన్నది నిజమే. దూరం నుంచి కూడా చూడలేదు" అన్నాడు.

"నా బట్టలు తడిసిపోయాయి" అంది.

"అవును పాం. చలికి బాగా వణుకుతున్నారు కూడా" అంటూ వెళ్ళి తన లుంగీ, షర్ట్ తీసుకొచ్చి ఇచ్చాడు.

"ఆ గదిలోకి వెళ్ళి మార్చుకోండి" అన్నాడు.

లుంగీ, షర్ట్‌లో ఆమె మరింత అందంగా ఉంది.

"మీ పేరు"

"మధురిమ"

"మీలాగే చాలా అందమైన పేరు"

"మరి మీ పేరు చెప్పరా?"

"గోపీకృష్ణ.. అంతా గోపి అంటారు"

"అబ్బో గోపికల కృష్ణుడన్నమాట. ఏ రాధకి సొంతమవుతారో!" అంది చిలిపిగా.

"లేదండీ, నేను అలాంటి వాడ్ని కాదు. అసలు పెళ్ళే చేసుకోదల్చుకోలేదు"

"కారణం తెలుసుకోవచ్చా?"

"పుట్టిన ప్రతివాడూ గిట్టక మానడు. అలాంటప్పుడు పెళ్ళి పేరుతో మరొకరిని బాధపెట్ట దల్చుకోలేదు"

ఆ మాటలకి ఆమె పడి పడి నవ్వింది.

ఆమె నవ్వుతుంటే పలువరుస తళుక్కున మెరిసి ముత్యాలను గుర్తుకు తెస్తున్నాయి.

"మీరు భలేవారండి. అందరూ మీలా అనుకుంటే సృష్టి ఆగిపోతుంది. మీలాగే మీ అమ్మా, నాన్నా అనుకుని ఉంటే మనం ఇలా కలుసుకునేవాళ్ళమా" అంది నవ్వుతూ.

"ఏమో! నాకు తెలియదు. సంసారం అనే బందిఖానాలో గడపడం నాకు ఇష్టంలేదు. జీవితం అంటే పెళ్ళి, పిల్లలేనా? దానికి ఓ ప్రత్యేకత ఉండాలి. ప్రతి వారి పుట్టుకకు ఏదో అర్థం వుంటుంది. అదేదో తెలుసుకోవాలి"

"మీరు అలా ఎందుకనుకుంటున్నారు. జీవితానికి అర్థం, పరమార్థం రెండు వుంటాయి. మనిషి పుట్టుక దగ్గర నుంచి నాలుగు దశలుంటాయి. వాటిని సంపూర్ణంగా అనుభవించడమే జీవితం. అప్పుడే పరిపూర్ణులవుతారు"

"మీరు చెప్పిన మాటల వింటుంటే నా సందేహాలకు ఇప్పుడిప్పుడే జవాబులు దొరుకుతున్నట్టు అనిపిస్తోంది. జీవితం గురించి ఈవిధంగా చెప్పినవారు లేరు" అన్నాడు.

"వాన వెలిసినట్టుంది. ఏమీ అనుకోకపోతే నన్ను కాస్త ఇంటి దగ్గర దింపుతారా?"

"కారు డ్రైవర్ తీసుకెళ్ళిపోయాడు. మీ వాళ్ళకు ఫోన్‌చేసి చెప్పండి.. ఈ రాత్రికి ఇక్కడే ఉండి ఉదయాన్నే వస్తానని"

సంకోచంగా ఫోన్‌చేసింది. "అన్నయ్యా.. కొంచెం ఇబ్బందయింది. దారిలో గోపీగారట.. వారింట్లో ఉండిపోవాల్సి వస్తోంది"

"ఎవరూ గోపి గారింట్లోనా? ఏది ఒక్కసారి ఆయన ఫోన్ ఇవ్వు?"

"హలో నేను సి.ఐ. ప్రతాప్‌ను. మీరు..." అన్నాడు.

"నేను మిస్టర్ ప్రతాప్.. కలెక్టర్ గోపీని"

"సార్ మీరా! మధు నా చెల్లెలు" అన్నాడు.

"అలాగా! ఆ విషయం నువ్వు చెబితేనే తెలిసింది. వాన వెలసింది కదా నువ్వు వచ్చి తీసుకెళ్ళు. అన్నట్టు ఓ ఆమెవి ఓ జత బట్టలు తీసుకురా. పూర్తిగా తడిచిపోయింది" అన్నాడు.

"అలాగే సార్" అని ఫోన్ పెట్టేశాడు.

"సారీ సార్! మీరు కలెక్టర్ అని తెలీక ఏదో మాట్లాడేశాను" అంది.

"ఇందులో సారీ ఎందుకు? నాకిన్ని విషయాలు చెప్పినందుకు నేనే నీకు థాంక్స్ చెప్పాలి"

"మీలాంటి గొప్పవాళ్ళని కలుసుకోవడం నా అదృష్టం" అంది.

"నీలాంటి అందమైన అమ్మాయితో పరిచయమవ్వడం నా అదృష్టం" అన్నాడు.

ఈలోగా ప్రతాప్ వచ్చాడు.

మధురిమ ప్రతాప్ తెచ్చిన డ్రస్ మార్చుకోవడానికి వెళ్ళింది.

"చాలా థాంక్స్ అండీ. మా చెల్లికి షెల్టర్ ఇచ్చినందుకు" అన్నాడు.

"భలేవాడివే! ఇందులో థాంక్స్ చెప్పడానికి ఏముంది?"

వాళ్ళిద్దరు గోపికి గుడ్‌నైట్ చెప్పి వెళ్ళిపోయారు.

మధురిమ గురించి ఆలోచిస్తూ గోపి నిద్రలోకి జారుకున్నాడు.

❖ ❖ ❖

పది రోజుల తర్వాత కాంతమ్మ గారు తీర్థయాత్రల నుంచి వచ్చారు.

గోపిలో కలిగిన మార్పులను గమనించి విస్తుపోవడం ఆవిడ వంతయింది. ఆరా తీసింది. మధురిమ విషయం తెలుసుకుని రంగంలోకి దిగింది.

ప్రతాప్ ఇంటికెళ్ళి వారి తల్లిదండ్రులతో పెళ్ళి విషయం మాట్లాడింది.

వారు ఎంతో సంతోషంగా అంగీకరించారు.

మధురిమ, గోపిల పెళ్ళికి ముహూర్తం నిశ్చయించారు. వివాహం ఘనంగా జరిగింది. కొత్త జంట హనీమూన్‌కి బయలుదేరింది.

"నాయనా గోపి! ఇప్పటికి ఒక ఇంటివాడివై నా కోరిక తీర్చావు. ఇద్దరుగా వెళుతున్న మీరు ముగ్గురుగా తిరిగి రావాలి. ఇంక మునిమనవడితో శేషజీవితం గడిపేస్తాను" అంది కాంతమ్మ.

గోపి క్రీగంట మధురిమను చూశాడు.

మధురిమ బుగ్గలు సిగ్గుతో మందారాలయ్యాయి.

■